



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 14 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 19 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 14 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGLE THU 19 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నూతన మద్యం విధానానికి ఏపీ కేబినెట్ ఆమోదం

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ

- సమావేశం వివరాలను మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి
- వాలంటీర్ల కాలపరిమితి గతేడాదే ముగిసిందని వెల్లడి
- కానీ జగన్ వాలంటీర్ల సర్వీస్ ను పొడిగించలేదని ఆరోపణ
- చంద్రబాబు తగిన నిర్ణయం తీసుకుంటారని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించిన అంశాలు, ఆమోదం తెలిపిన అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రభుత్వ శాఖలతో సమీకృతం చేస్తూ ఒక సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 2.63 లక్షల మంది వాలంటీర్లు ఉన్నారని, వారిలో 1.07 లక్షల మంది రాజీనామా చేశారని పార్థసారథి వివరించారు. పాలన అంతా వాలంటీర్ల మీదే నడుస్తోంది అన్నట్టుగా గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు.

వాలంటీర్లే మెరుగైన సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ విజయానికి వారే ముఖ్య కారకులని కూడా చెప్పుకున్న గత ప్రభుత్వం... 2023 ఆగస్టు 15 తర్వాత వారి సేవలను పొడిగించకుండా ఎందుకు మోసం చేసిందన్నది అర్థంకాని విషయం అని పేర్కొన్నారు.

2023లోనే వాలంటీర్ల పదవీకాలం ముగిస్తే, ఎందుకు పొడిగించలేదని ప్రశ్నించారు. వాలంటీర్లు సర్వీస్ లో ఉన్నారో, లేదో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇలా వాలంటీర్లను మోసం చేయడానికి కారణాలేంటో కూడా గత ప్రభుత్వంలో ఉన్నవారే చెబితే బాగుంటుందని మంత్రి పార్థసారథి సూచించారు.

ఏదేమైనా గానీ సమగ్ర నివేదికతో రావాలని సంబంధిత శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, వాలంటీర్ల విషయంలో తమ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

ఇక, వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలు చేసేందుకు ప్రతినెలా ఇస్తున్న రూ.200 రద్దు చేస్తున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. దినపత్రిక కొనుగోలుకు సంవత్సరానికి గత ప్రభుత్వంలో రూ.102 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. దినపత్రిక కొనుగోలుపై విచారణకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

**ఇతర వివరాలు...**

ఇంటింటికి వెళ్లి 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించేలా కార్యాచరణ

నూతన మద్యం విధానంపై మంత్రివర్గ సమావేశంలో చర్చ

అందుబాటులోకి నాణ్యమైన మద్యం బ్రాండ్లు... సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం

భోగాపురం ఎయిర్ పోర్టు పేరును మార్చేందుకు క్యాబినెట్ నిర్ణయం

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ 'స్టెమీ' పథకం

ఆధార్ తరహాలో విద్యార్థులకు 'అపార్' గుర్తింపు కార్డులు

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన

రాష్ట్ర హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు... కార్పస్ ఫండ్ గా రూ.10 కోట్లు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి డీమ్డ్ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం

రూ.1000 కోట్లతో రాష్ట్రంలో బిట్స్-పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు

చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి సిఫారసు

కౌలు కార్డుల నమూనా మార్చాలని క్యాబినెట్ నిర్ణయం.

రైతు సంతకం అవసరం లేకుండానే కౌలు కార్డుల జారీ

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని నిర్ణయం

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం

## వైసీపీకి భారీ షాక్..

### పార్టీకి రాజీనామా చేసిన బాలినేని



- రాజీనామా లేఖను జగన్ కు పంపించిన బాలినేని
- కొంత కాలంగా వైసీపీ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న బాలినేని
- పవన్ కల్యాణ్ ను కలుస్తున్న బాలినేని... రాజకీయాలు వేరు, బంధుత్వం వేరు అని వ్యాఖ్య
- పవన్ ను కలిసిన తర్వాత జనసేనలో చేరే తేదీని ప్రకటించనున్న బాలినేని
- రాజకీయాల్లో భాష గౌరవంగా ఉండాలని వ్యాఖ్య
- జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు వ్యతిరేకించానన్న బాలినేని

**పెన్ పవర్ డెస్క్:**ఎన్నికల తర్వాత తీవ్ర ఒడిదుడుకులకు గురవుతున్న వైసీపీకి ఈరోజు భారీ షాక్ తగిలింది. సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన జనసేనలో చేరబోతున్నారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను బాలినేని కలవనున్నారు. పవన్ ను కలిసిన

వివరాలు 2లో..

## హీరోయిన్ జెత్వానీ కేసులో లోతైన విచారణ జరగాల్సి ఉంది

- జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయిందన్న డీజీపీ
- ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- ధైర్యంగా పని చేసేలా పోలీసులను సంసిద్ధం చేస్తున్నామన్న డీజీపీ



వివరాలు 2లో..

## చంద్రయాన్ 4 మూన్ మిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం



**పెన్ పవర్ డెస్క్:**చంద్రయాన్ 3 సక్సెస్ తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తలపెట్టిన చంద్రయాన్ 4 మూన్ మిషన్ కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇటీవల చంద్రయాన్ 3 సక్సెస్ తో ఉత్సాహంతో ఉన్న ఇస్రో.. చంద్రునిపైకి మానవ సహిత మిషన్ చంద్రయాన్ 4 ప్రయోగానికి సిద్ధమయింది. ఈ క్రమంలో చంద్రయాన్ 4 మిషన్ కు కేంద్ర కేబినెట్ బుధవారం ( సెప్టెంబర్ 18, 2024) ఆమోదం తెలిపింది. చంద్రయాన్ 4 మూన్ మిషన్ లో భాగంగా చంద్రునిపై సక్సెస్

వివరాలు 2లో..

## ఇక జైలుకే.. నో బెయిల్: కొరియోగ్రాఫర్ జానీపై పోక్సో కేసు



**పెన్ పవర్ డెస్క్:**కొరియోగ్రాఫర్, పవన్ కల్యాణ్ జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ కొరియోగ్రాఫర్ జానీపై ఉచ్చు బిగిసుకుంది. అతనిపై ఏకంగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు హైదరాబాద్ నార్సింగ్ పోలీసులు. తన సహా మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై.. మైనర్ గా ఉన్నప్పుడే లైంగిక వేధింపులకు గురి చేయటంతో.. ఇప్పుడు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు పోలీసులు. బాధితురాలి స్టేట్ మెంట్ ఆధారంగా కేసులో కొత్త సెక్షన్లు పెట్టారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావటంతో.. ఇక జానీకి బెయిల్ వచ్చే పరిస్థితులు కూడా లేవు. పోక్సో చాలా తీవ్రమైన నేరం. ఈ కేసులో వెంటనే బెయిల్ కూడా రాదు. అరెస్ట్ అయిన

వివరాలు 2లో..

## ఈ వినతులను వెంటనే పరిష్కరించండి..

### మంత్రులకు సూచించిన లోకేశ్



- క్యాబినెట్ సమావేశానికి ముందు వినతులు పరిశీలించిన మంత్రి లోకేశ్
- వాటిని సంబంధిత మంత్రులకు ఇచ్చి పరిష్కారం చూపాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**మంత్రి నారా లోకేశ్ ప్రజాదర్బార్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి వినతులు పోటెత్తుతున్న సంగతి తెలిసిందే. తన వద్దకు వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరిస్తూ.. వీలైతే అక్కడికక్కడే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. వాట్సాప్, ట్విట్టర్ ద్వారా అందిన వినతులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకుసాగుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు అధ్యక్షతన కొద్దిసేపటి క్రితం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. నూతన మద్యం పాలసీపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే వలంటీర్ వ్యవస్థ, ఆడబిడ్డ నిధి

వివరాలు 2లో..

## కరోనాలో కొత్త వేరియంట్... 27 దేశాలకు వ్యాప్తి

- కొత్తగా ఎక్స్ఈసీ వేరియంట్
- జర్మనీలో గుర్తింపు
- యూరప్ దేశాల్లో వ్యాప్తి



**పెన్ పవర్ డెస్క్:**యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి ఇప్పటికీ ఉనికిని చాటుకుంటూనే ఉంది. కోవిడ్-19 వైరస్ ఆ తర్వాత అనేక విధాలుగా రూపాంతరం

వివరాలు 2లో..

## చంద్రబాబు.. అప్పటి వరకు మీ నోటికి తాళం వేసుకోండి

- చంద్రబాబును మరోసారి టార్గెట్ చేసిన అంబటి
- ప్రజాస్వామ్యంలో ఎవరి నోటికి తాళం వేస్తారని ప్రశ్న
- అక్రమంగా ఉన్న మీ ఇంటికి తాళం వేయండని వ్యాఖ్య



వివరాలు 2లో..

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు... కేంద్రంపై ఖర్గే, అసదుద్దీన్ విమర్శలు

- ఒకేసారి ఎన్నికల విధానం ఆచరణీయం కాదన్న మల్లికార్జున ఖర్గే
- ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని వ్యాఖ్య
- మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదన్న ఎంఐఎం చీఫ్



వివరాలు 2లో..

## కోవర్టులు పై వేటు తప్పదా...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 18:** ఎన్నికల్లో టిడిపి సూపర్ విక్టరీ సాధించింది. సొంతంగానే 135 స్థానాల్లో విజయం సాధించింది. కూ టమిపరంగా 164 సీట్లను కైవసం చేసుకుంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 100 రోజులు అవుతుంది. ఈనెల 20వ తేదీతో వందరోజుల పాలన పూర్తవుతుంది. దీంతో మూడు పార్టీలు సంబరాలు చేసుకునేందుకు సిద్ధపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో చంద్రబాబు కొన్ని రకాల లోపాలను సరి చేసుకునే పనిలో పడ్డారు.

వివరాలు 2లో..

## 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం!

- కేంద్ర కేబినెట్ ముందుకు రామ్‌నాథ్ కోవింగ్ కమిటీ సిఫార్సులు
- కేబినెట్ ఆమోదం తెలిపినట్టు చెబుతున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు
- త్వరలోనే బిల్లు పార్లమెంట్ ముందుకు వెళ్లే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు సమాచారం. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను నేడు కేంద్ర మంత్రివర్గం ముందు ఉంచినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ఈ మేరకు బిల్లును కూడా ప్రవేశపెట్టవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అరవింద్ కేజ్రీవాల్ మాస్టర్ స్ట్రోక్...

అరవింద్ కేజ్రీవాల్ పాలిటిక్స్ ఆలోచనలకు అందవు. రాజకీయాల్లో మన తదుపరి అడుగును ప్రత్యర్థి ఊహించడానికి ఆస్కారం ఉంటుంది. కానీ, అరవింద్ కేజ్రీవాల్.. తన క్రేజీ డెసిషన్స్‌తో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తాడు. ఢిల్లీలో 2013లో అధికారాన్ని చేపట్టాల్సిన బీజేపీని ప్రతిపక్షానికి పరిమితం చేసిన ఆమ్ ఆద్మీ ఈ అరవింద్ కేజ్రీవాల్. దశాబ్దకాలం కాచుక్కూచున్న బీజేపీకి.. ఈ సారి కూడా అధికారాన్ని అందని ద్రాక్ష చేసేలా నిర్ణయాన్ని ప్రకటించాడు. ఒక వైపు లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలు, సుదీర్ఘ పాలన వల్ల సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకత, ప్రతిపక్ష బీజేపీ చేసే బలమైన ఆరోపణలు, మరో వైపు లిక్కర్ కేసు ఉచ్చు.. ఇలా అన్నీ రౌండప్ చేస్తున్న వేళ అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు. ఈ స్ట్రోక్‌తో ప్రతిపక్షానికి మైండ్ బ్లాంక్ అయిందని చెప్పొచ్చు.బీజేపీకి ఇలా స్ట్రోక్‌లు ఇవ్వడం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇది కొత్తకాదు. 2013 నుంచి బీజేపీని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. అవినీతికి వ్యతిరేక పోరాటాన్ని తన రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధం చేసుకున్న అరవింద్ కేజ్రీవాల్.. నెత్తికి మఫ్లర్, కాళ్లకు స్లిప్పర్లు వేసుకుని, సాధారణమైన డ్రెస్సులో అంతే సామాన్యమైన వ్యవహారంతో ప్రజలకు చేరువయ్యాడు. తాను నిజంగానే ఆమ్ ఆద్మీని అన్ని విధాలా చాటిచెప్పాడు. ఆమ్ ఆద్మీ పార్టీని స్థాపించాడు. 2013 వరకు 15 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అప్రతిహతంగా అధికారాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై నెలకొన్న ప్రజా వ్యతిరేకతను సమర్థవంతంగా క్యాప్చర్ చేసే పనిలో బీజేపీ ఉన్నది. 2013లో తమకే అధికారమన్న ధీమాతో పని చేసింది. కానీ, ఇంతలో అరవింద్ కేజ్రీవాల్ సుడిగాలిలా అడ్డుతగిలాడు. తన పార్టీని విశ్వసించి అధికారాన్ని ఇవ్వాలని, బీజేపీతో, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోబోనని తన పిల్లలపై ఒట్టు పెట్టాడు. కాంగ్రెస్ ఘోరంగా తుడిచిపెట్టుకుపోగా.. ఢిల్లీలోని 70 సీట్లల్లో బీజేపీ 31 సీట్లు, ఆప్ 28 సీట్లు గెలుచుకుంది. హంగ్ తీర్పు రావడంతో బీజేపీ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటు పిలుపును నిరాకరించింది. మరోవైపు ఆప్ తన మార్క్ పాలిటిక్స్ కంటిన్యూ చేసింది. 30 డిమాండ్లను రిలీజ్ చేసింది. ఏడు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ పార్టీ ఆ డిమాండ్లను యాక్సెప్ట్ చేయడంతో అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టాడు.కానీ, 49 రోజులకే 2014 ఫిబ్రవరిలో సీఎంగా రిజైన్ చేశాడు. కాంగ్రెస్, బీజేపీలు వాటి అవినీతి విధానాలతో తమ పాలనలో అవాంతరాలు సృష్టిస్తున్నాయని ఆరోపించాడు. అప్పటికీ ఢిల్లీలో బీజేపీకి ఎక్కువ ఆదరణ ఉన్నదని, 2014లో తొలినాళ్లలోనే ఎన్నికలు జరిగి ఉంటే కచ్చితంగా బీజేపీ గెలిచేదనే అభిప్రాయాలు వచ్చాయి. ఈ క్రమంలో 2014 అక్టోబర్‌లో కేజ్రీవాల్ ఓ ట్వీట్ వదిలాడు. ఎన్నికలంటే బీజేపీ పరుగు పెడుతున్నదని, ఓడిపోతామనే భయం ఆ పార్టీని పట్టిపీడుస్తున్నదని కామెంట్ చేశాడు. ఆప్ ప్రతినిధులు ఈ వాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఫలితంగా ప్రజల్లో బీజేపీ కంటే ఆప్ బలంగా ఉన్నదనే అభిప్రాయం వెళ్లింది. ప్రజల తీర్పును కాలరాసి రాజీనామా చేశాడని బీజేపీ ఆరోపణలకు పదునుపెట్టగా క్షమాపణలు చెబుతూ ప్రజల్లోకి వెళ్లాడు కేజ్రీవాల్. తనకు మరో అవకాశం ఇవ్వాలని వేడుకున్నాడు.అప్పుడు 70 సీట్లల్లో 67 సీట్లు ఇచ్చి ఆప్‌ను ప్రజలు గెలిపించారు. ఇక 2020 ఫిబ్రవరిలో కేజ్రీవాల్ మూడోసారి అధికారాన్ని(63 సీట్లతో) చేపట్టాడు. ఈ సారి ఆప్ పై లిక్కర్ కేసు వంటి తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అవినీతిపై పోరాటంతో పుట్టిన ఆప్ అవినీతి పార్టీ అనే ప్రచారాన్ని బీజేపీ బలంగా చేస్తున్నది. ఆమ్ ఆద్మీ అని చెప్పుకునే కేజ్రీవాల్.. ఢిల్లీలో విలాసవంతంగా నిర్మించిన భవంతిలో ఉంటున్నారని ఆరోపిస్తున్నది. అవినీతి కేసులో కేజ్రీవాల్ జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. తొలిసారి జైలుకెళ్లిన సీఎం ఈయనే. ఈ సారి తమ గెలుపును ఆపేవారే లేరని బీజేపీ ధీమాగా ఉన్నది. కానీ, అరవింద్ కేజ్రీవాల్ అంటే అంత సింపుల్ కాదు కదా!జార్ఖండ్‌లోనూ హేమంత్ సోరెన్ జైలుకు వెళ్లే పరిస్థితులు వచ్చినప్పుడు సీఎం పదవికి రాజీనామా చేశాడు. అరవింద్ కేజ్రీవాల్ కూడా అలాగే రాజీనామా చేస్తాడని బీజేపీ ఆశించింది. కానీ, అవసరమైతే జైలు నుంచే పాలన చేస్తానని, రాజీనామా చేసే ప్రసక్తే లేదని అరవింద్ కేజ్రీవాల్ తేల్చేశాడు. బీజేపీ ఎంత ఒత్తిడి తెచ్చినా తట్టుకుని రాజీనామా చేయలేదు. సుప్రీంకోర్టు తీర్పుతో బయటికి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్.. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించి అందరి అంచనాలను తలకిందులు చేశాడు. తనపై అవినీతి కేసును ప్రజా కోర్టులో తేల్చుకుంటానని, ప్రజలు ఇచ్చే తీర్పు.. ఈ లిక్కర్ కేసు మరకను తుడిచివేస్తుందని చెప్పాడు. ఇది ప్రతిపక్షానికి దిమ్మదిరిగే షాక్. అరవింద్ కేజ్రీవాల్‌పై పొలిటికల్‌గా ఎలా దాడి చేయాలా? అనే ఆలోచనలో పడిపోయింది అపోజిషన్.ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవి నుంచి తప్పుకుంటాడు. ఒక ఎమ్మెల్యేగా ఈ కేసుపై పోరాడుతాడు. దీంతో రాహుల్, సోనియాపై బీజేపీ విరుచుకుపడినట్టుగా బెయిల్ సీఎం లాంటి పంచ్‌లు విసరలేదు. అధికారానికి పాకులాడుతాడనే ఆరోపణలూ చేయలేదు. సీఎం పదవికి రాజీనామా చేయడంతో ఆ విలాసవంతమైన భవంతిని కేజ్రీవాల్ వదిలి.. మళ్లీ తాను సాధారణ పౌరుడినే అనే నెరేటివ్ ప్రజల్లోకి ఈజీగా తీసుకెళ్లవచ్చు. కేజ్రీవాల్ సాధారణ ఎమ్మెల్యేగా మారి ప్రభుత్వం నుంచి డిస్టెన్స్ పెంచుకోవడం.. కొత్త ముఖం సీఎంగా రావడంతో అవినీతి ప్రభుత్వమనే అభిప్రాయాలు కనుమరుగు కావొచ్చు.సీఎంగా అతిషీని ఎంచుకోవడం కూడా అరవింద్ కేజ్రీవాల్ మాస్టర్ స్ట్రోకే. మహిళకు అగ్రపదవిని కట్టబెట్టడమే సాఫ్ట్ కార్నర్ సంపాదించడంతోపాటు చాలా పోర్ట్‌ఫోలియోలు నిర్వహించిన అనుభవమున్న అతిషి.. ప్రభుత్వ విజయాలను ప్రభావవంతంగా ప్రచారం చేయగలదు. ఆమె మహిళ కావడం మూలంగా బీజేపీ దూకుడుగా ఆరోపణలు చేయడం కష్టసాధ్యమే. అతిషి ప్రభుత్వ విజయాలను ప్రచారం చేస్తే.. బీజేపీని రాజకీయంగా కేజ్రీవాల్ ఎదుర్కోవచ్చు. ఎన్నో వనరులున్న బీజేపీకి ఈ సారి కూడా అరవింద్ కేజ్రీవాల్ అగ్నిపరీక్షే పెడుతున్నాడు. ఎన్నికల వరకు ఇంకా ఎన్ని పొలిటికల్ స్టంట్లు జరుగుతాయో చూడాల్సిందే మరి.

# 'వన్ నేషన్... వన్ ఎలక్షన్'

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది.

**కమిటీ సిఫార్సులు ఇవే...**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' కమిటీ ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన నివేదికను అందజేసింది. లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సిఫారసుల అమలును పరిశీలించేందుకు 'కార్యాచరణ బృందాన్ని' ఏర్పాటు చేయాలని కూడా కమిటీ ప్రతిపాదన చేసింది.

ఏకకాల ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులను ఆదా చేయవచ్చని, తద్వారా అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని సూచించింది. వన్ నేషన్... వన్ ఎలక్షన్ ప్రక్రియతో ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయవచ్చునని, ఈ విధానం దేశ ఆకాంక్షలను సాకారం చేయడంలో తోడ్పడుతుందని అభిప్రాయపడింది.రాష్ట్ర ఎన్నికల అధికారులతో సంప్రదింపులు జరిపి ఎన్నికల సంఘం ఉమ్మడి ఎలక్టోరల్ రూల్, ఓటర్ ఐడీ కార్డులను సిద్ధం చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుండగా.. మున్సిపాలిటీలు, పంచాయతీల వంటి స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్లు నిర్వహిస్తున్నాయి.

రామ్‌నాథ్ కోవింద్ కమిటీ మొత్తం 18 రాజ్యాంగ సవరణలను సిఫారసు చేసింది. వీటిలో చాలా వరకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం లేదు. అయితే కొన్ని రాజ్యాంగ సవరణ బిల్లులకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలిపాల్సి ఉంది. వీటిని పార్లమెంటు కూడా ఆమోదించాల్సి ఉంటుంది.

**వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్**

కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు మొత్తం 32 పార్టీలు, ప్రముఖ న్యాయమూర్తులు సమర్థించారని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ పేర్కొంది. అయితే కాంగ్రెస్ పార్టీ సహా 15 పార్టీలు వన్ నేషన్.. వన్ ఎలక్షన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి.

# కరోనాలో కొత్త వేరియంట్... 27 దేశాలకు వ్యాప్తి

- మొదటి పేజీ తరువాయి

చెంది, వేరియంట్లు, సబ్ వేరియంట్లుగా వ్యాపిస్తోంది. తాజాగా, కరోనాలో మరో కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఇది 27 దేశాలకు పాకడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కరోనా వేరియంట్ ను ఎక్స్‌ఈసీగా పిలుస్తున్నారు. దీన్ని మొట్టమొదట జర్మనీలో గుర్తించారు. ఇది యూరప్ దేశాల్లో విజృంభిస్తోందని... జర్మనీతో పాటు, బ్రిటన్, నెదర్లాండ్స్, డెన్మార్క్ దేశాల్లో ఈ కొత్త వేరియంట్ పాజిటివ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, కరోనా వైరస్ లోని ఇతర రకాలతో పోల్చితే ఎక్స్‌ఈసీ వేరియంట్

వ్యాప్తి చెందే వేగం తక్కువేనని నిపుణులు అంటున్నారు. చలికాలంలో దీని ప్రభావం అధికంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఒమిక్రాన్ వేరియంట్ పరంపరలోనిదే కాబట్టి, వ్యాక్సిన్ తో నివారించవచ్చని తెలుస్తోంది.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు...

# కేంద్రంపై ఖర్గే, అసదుద్దీన్ విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:**'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానం ఆచరణ సాధ్యంకాదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని ఖర్గే అభివర్ణించారు. "ఇది జరగదు. ఈ విధానాన్ని ప్రజలు ఆమోదించరు" అని ఆయన అన్నారు.

వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదినకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ప్రతిపాదిత ఎన్నికల విధానాన్ని కాంగ్రెస్‌తో సహా మొత్తం 15 విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

**మోదీ, అమిత్ షాలకు మాత్రమే అవసరం: అసదుద్దీన్**

వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా వ్యతిరేకించారు. సమస్యను సృష్టించడానికి 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ఒక మార్గమని, అందుకే ఈ విధానాన్ని తాను స్థిరంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ప్రాథమిక అంశాలైన ఫెడరలిజం, ప్రజాస్వామ్యాలను ఈ విధానం నాశనం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికల విధానం సమస్య కాదని అన్నారు. మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం వారికి ఉందని, అందుకే వారికి ఏకకాల ఎన్నికలు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో తరచుగా, నిర్దిష్ట కాలాలలో జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని అసదుద్దీన్ ఒవైసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హీరోయిన్ జెత్వానీ కేసులో లోతైన విచారణ జరగాల్సి ఉంది

**పెన్ పవర్ డెస్క్:**ముంబయి హీరోయిన్ కాదంబరి జెత్వానీ కేసు ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసు నేపథ్యంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరోవైపు ఈ అంశంపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందిస్తూ... జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయిందని... ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిచడమే తమ లక్ష్యమని అన్నారు. లైంగిక దాడులను నివారించడం కోసం ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. ఏలూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోలీసులు ధైర్యంగా పని చేసేలా వారిని సంసిద్ధం చేస్తున్నామని డీజీపీ చెప్పారు. పోలీసుల సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పోలీస్ క్యాంటీన్ల వర్కింగ్ కేపిటల్ కింద రూ. 4.7 కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం విజయవాడ, విశాఖలో మాత్రమే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని... అన్ని జిల్లా కేంద్రాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యాంటీ నార్కోటిక్స్ విభాగానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు సాగుతామని చెప్పారు. చిన్నపిల్లలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అందరూ కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు.

# వైసీపీకి భారీ షాక్..

- మొదటి పేజీ తరువాయి

తర్వాత జనసేనలో ఎప్పుడు చేరాలనే తేదీపై ఆయన నిర్ణయం తీసుకుంటారు. జగన్ కు బంధువైన బాలినేని వైసీపీకి రాజీనామా చేయడంతో వైసీపీ శ్రేణులు షాక్ కు గురవుతున్నాయి.మరోవైపు, మీడియాతో బాలినేని మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు వేరు... బంధుత్వం వేరు అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలను కాపాడాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు తాను వ్యతిరేకించానని చెప్పారు. విలువలను నమ్ముకుని తాను ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. రెండుసార్లు మంత్రిగా పని చేశానని చెప్పారు.

రాజకీయాల్లో మనం మాట్లాడే భాష గౌరవంగా ఉండాలని బాలినేని అన్నారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలని అన్నారు. కొన్ని కారణాల వల్ల తాను వైసీపీని వీడుతున్నానని చెప్పారు. తన వద్దకు ఎవరు వచ్చినా రాజకీయాలకు అతీతంగా సాయం చేశానని తెలిపారు. ప్రజల తీర్పు తనకు శిరోధార్యమని చెప్పారు.

# హయ్యమ్మ?. ఒక పడవ కదిలింది..

**విజయవాడ, పెన్‌పవర్ సెప్టెంబర్18:** వరద ప్రవాహానికి మునిగిపోయిన మూడు పడవలలో ఒకదానిని బయటికి తీసారు. గత వారం రోజులుగా తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్న మూడు సంస్థల కృషి ఫలించింది. రెండు రోజుల క్రితం ఒక పడవ నీళ్లలో నుంచి పైకి వచ్చినప్పటికీ కదిలించలేకపోయారు. మునిగిన మూడు పడవలను బయటికి లాగటానికి ప్రభుత్వం మూడు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఎట్టికెల్లకు కు ఒక పడవ కదలటంతో ప్రభుత్వం, మూడు సంస్థల ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఇక జైలుకే.. నో బెయిల్:

# కొరియోగ్రాఫర్ జానీపై పోక్సో కేసు

- మొదటి పేజీ తరువాయి

వెంటనే జైలుకు వెళ్లాల్సిందే. ఒక వేళ కోర్టులో నేరం రుజువు అయితే.. జానీకి కనీసం పదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

ప్రస్తుతం జానీ జాడ ఎక్కడా లేదు. అతని కోసం నార్సింగ్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నాలుగు ప్రత్యేక బృందాలు వెతుకుతున్నాయి. నెల్లూరులో ఉన్నట్లు సమాచారం రావటంతో.. అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు నార్సింగ్ పోలీసులు. నెల్లూరులో లేదని సమాచారం. కేసు నమోదు అయిన వెంటనే జానీ.. విదేశాలకు వెళ్లిపోయాడు అనే వార్తలు కూడా వస్తున్నాయి. వీటిపై ఇంకా స్పందించలేదు పోలీసులు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాడా లేక దేశంలోనే ఎక్కడైనా తలదాచుకున్నాడా లేక విదేశాలకు వెళ్లాడా అనేది తెలియాల్సి ఉంది. జానీ ఫోన్లు అన్నీ స్విచ్ఛాఫ్ అయ్యి ఉన్నాయి. అతని భార్య, ఇతర బంధువుల నుంచి కూడా ఎలాంటి సమాచారం లేదు.

# చంద్రయాన్ 4 మూన్ మిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

ఫుల్ గా ల్యాండింగ్, తర్వాత భూమికి పైకి తిరిగి రావడానికి టెక్నాలజీ డెవలప్ మెంట్ చేస్తున్నారు. చంద్రునిపై సక్సెస్ ఫుల్ ల్యాండింగ్, చంద్రునిపై నమూనాలను సేకరణ, వాటిని భూమిపై తీసుకురావడం మిషన్ లో భాగం. శాస్త్రీయ అన్వేషణ, చంద్రునిపై వాతావరణం, భూగర్భ శాస్త్రం బాగా అర్థం చేసుకోవడానికి, మందపాటి వాతావరణంలో పరిశోధన చేస్తూ ఎక్కువ మొత్తంలో సైన్స్ డేటాను రూపొందించడమే చంద్రయాన్ 4 లక్ష్యం. ఈ ప్రతిష్టాత్మక మూన్ మిషన్ చంద్రయాన్ 4 కోసం రూ. 2,104.06 కోట్లు (సుమారు %వి%253 మిలియన్లు) వెచ్చిస్తోంది భారత ప్రభుత్వం. భారత్ దీర్ఘకాలిక అంతరిక్ష అన్వేషణ లక్ష్యాల దిశగా ఇస్రో చంద్రయాన్ 4 ప్రయోగానికి సిద్ధమయింది. మరోవైపు వీనస్ ఆర్బిటర్ మిషన్ , భారతీయ అంతరిక్ష్ స్టేషన్ (బిఎఎస్) ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# చంద్రబాబు.. అప్పటి వరకు మీ నోటికి తాళం వేసుకోండి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి టార్గెట్ చేశారు. ఈరోజు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ... 'ఈ ప్రజాస్వామ్యంలో ఎవరి నోటికి తాళాలు వేస్తారు. అక్రమంగా ఉన్న మీ ఇంటికి ముందు తాళం వేయండి. అప్పటి దాకా మీ నోటికి తాళం వేసుకోండి చంద్రబాబు' అని ట్వీట్ చేశారు.

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కూడా ఇటీవల ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కృష్ణానది కరకట్టపై అక్రమంగా నిర్మించిన నివాసంలో చంద్రబాబు ఉంటున్నారని ఆయన విమర్శించారు. ఈ అక్రమ కట్టడాన్ని వెంటనే కూల్చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈ వినతులను వెంటనే పరిష్కరించండి..

- మొదటి పేజీ తరువాయి

పథకంపై ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. పలు ఉద్యోగాల భర్తీకి కూడా క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.క్యాబినెట్ సమావేశానికి హాజరు కావడానికి ముందు మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌లో తన వద్దకు వచ్చిన వినతులను సంబంధిత మంత్రులకు అందజేశారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం క్యాబినెట్ భేటీకి హాజరయ్యారు.

## కోవర్టులు పై వేటు తప్పదా...

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరును మదించనున్నారు. కొందరు వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని నివేదికలు వచ్చాయి. వాటి ప్రకారం దిద్దుబాటు చర్యలకు దిగనున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో కొందరు ఎమ్మెల్యేలకు భారీ షాక్ తగలనున్నట్లు సమాచారం.పార్టీకి వ్యతిరేకంగా,ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పేర్లు ఇప్పటికే చంద్రబాబు టేబుల్ పై ఉన్నట్లు సమాచారం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలతో పాటు బిజెపి, జనసేన ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారాన్ని అప్పగించారని.. దానిని దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. పవన్ సైతం అదే విషయాన్ని చెప్పుకొచ్చారు. చివరకు తాను తప్పు చేసిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే కూటమి అధినేతలుగా చంద్రబాబు, పవన్ కీలక సూచనలు చేసినా కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెట్టినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అటువంటి వారందరికీ ఇప్పటికే హెచ్చరికలు పంపారని..ఇప్పుడు నేరుగా మరోసారి హెచ్చరించనున్నట్లు సమాచారం.ఓ ముగ్గురు ఎమ్మెల్యేలపై వ్యతిరేకంగా నివేదికలు వచ్చినట్లు తెలుస్తోంది.ఓ మహిళ ఎమ్మెల్యే భర్త ఆగడాలు ఎక్కువయ్యాయని.. మరో ఎమ్మెల్యే వైసీపీ శ్రేణులకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని? మరొకరు ఇసుక ఆగడాల్లో ఎక్కువగా తల దూర్చుతున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై పార్టీ పరంగా కూడా చంద్రబాబు నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. మరోసారి వారిని సుతిమెత్తగా హెచ్చరించనున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.ఈనెల 18న క్యాబినెట్ మీటింగ్ ఉంటుంది. 20న వందరోజుల పాలన పూర్తవుతుంది. అందుకే ముందుగా ఎమ్మెల్యేలకు కీలకమైన సూచనలు చేసి సంబరాలకు పిలుపు ఇవ్వనున్నారు.

# జమిలి ఎన్నికలుతో ముందస్తు ఎన్నికలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 18:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జమిలి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ఎప్పుడు అనేది చెప్పకపోయినా ఈ ప్రభుత్వం ఐదేళ్లు మాత్రం అధికారంలో ఉండదన్న స్పష్టమైన సిగ్నల్స్ ఇప్పటికే ఎన్డీఏ మిత్రపక్షాలకు చేరినట్లు తెలిసింది. దేశమంతా ఒకే సారి రాష్ట్ర, లోక్‌సభ ఎన్నికలు జరిపే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ప్రధాని మోదీతో పాటు కీలక నేతలు భాగస్వామ్య పక్షాలతో త్వరలో మాట్లాడే అవకాశముంది. అందరినీ ఒప్పించి జమిలి ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇప్పటికే వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు మళ్లీ జరిగితే ఈసారి ఎవరిది అధికారం అన్నది మాత్రం అన్ని పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. వరద బాధితులకు భారీ ప్యాకేజీ ప్రకటించిన చంద్రబాబు కూటమి బలంగానే.. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కూటమి పార్టీలు బలంగా ఉన్నాయి. వంద రోజుల పాలనలో చంద్రబాబు రేపు సమీక్ష చేయనున్నారు. మంత్రులకు కూడా గ్రేడింగ్ ఇవ్వనున్నారు. దీంతో పాటు పాలనపరమైన ఇబ్బందులను కూడా అధిగమించి వీలయినంత త్వరగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. అందులో భాగంగా చంద్రబాబు తొలుత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు యువతకు నిరుద్యోగ భృతిని కూడా అందచేయాలని చూస్తున్నారు. అదే సమయంలో రేపు ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశాన్ని నిర్వహించడంతో పాటు ఎమ్మెల్యేలకు కూడా మార్గదర్శనం చేయనున్నారు. అంటే చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలకు దాదాపు సిద్ధమయినట్లు జరుగుతున్న



పరిణామాలను బట్టి అర్థమవుతుందని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారు. కాపు + కమ్మ + కమలం కాంబినేషన్ తో మరోసారి విజయం తథ్యమని నమ్ముతున్నారు. అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ కూడా పుంజుకునే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే జగన్ చేసిన కొన్ని జిల్లాల పర్యటనకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో వైసీపీ నేతలు త్వరలోనే యాక్టివ్ అయ్యేందుకు కూడా జగన్ త్వరలో ముఖ్య నేతలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం మేరకు జమిలి ఎన్నికల అంటే దాదాపు సాధారణ ఎన్నికలకు రెండు, మూడేళ్లు ముందే వస్తాయన్న ఊహాగానాలు చెలరేగుతుండటంతో ఇక నియోజకవర్గాల వారీగా నేతలు యాక్టివ్ అయ్యేందుకు జగన్ స్వయంగా రంగంలోకి దిగనున్నారని తెలిసింది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు అధ్యక్షులతో పాటు పార్టీ అధికార ప్రతినిధులను కూడా నియమించిన జగన్ మరిన్ని నియామకాలు చేపడతారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జమిలి ఎన్నికలు జరిగితే ఈసారి కూడా ప్రజాతీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని చంద్రబాబు భావిస్తున్నారు. వరదల సమయంలో తాను పడిన శ్రమతో పాటు ప్రభుత్వం చూపిన చొరవతో ప్రాణనష్టం తగ్గించిన విధానం పట్ల కూడా ప్రజలు ఆకర్షితులయ్యారన్న ఫీడ్ బ్యాక్ చంద్రబాబుకు ఇప్పటికే చేరిందని తెలిసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా జమిలి ఎన్నికలు తమ హయాంలోనే జరుగుతాయని స్పష్టం చేయడంతో చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. అదే సమయంలో వైసీపీ అధినేత జగన్ కూడా ముందస్తు ఎన్నికలకు పార్టీని సిద్ధం చేస్తుండటంతో రానున్న రోజుల్లో ఏపీలో మళ్లీ ఎన్నికల హీట్ మొదలయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైఎస్ జగన్ కూడా ఈసారి ప్రజలు తనను ఆదరిస్తారన్న విశ్వాసంతో ఉన్నారు.

## 47 స్థానాల్లో 19 కమలం పోటీయేనా..
# ముందే హ్యాండ్స్ అప్సా...



**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ శ్రీనగర్, సెప్టెంబర్ 18:** దాదాపు 10 సంవత్సరాల తర్వాత జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయి. 2014లో జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎలక్షన్స్ లో పీడీపీ 28 సీట్లు గెలిచింది. భారతీయ జనతా పార్టీ 25 అసెంబ్లీ స్థానంలో ఘన విజయం సాధించింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో పిడిపి, బిజెపి కలిసి సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.. అయితే ఆ తర్వాత విభేదాలు పొడ చూపడంతో పీడీపీ, భారతీయ జనతా పార్టీ కటీఫ్ చెప్పుకున్నాయి. నేతలు ఎవరి దారి వారు చూసుకున్నారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ త్రిబుల్ తలాక్ ను రద్దు చేసింది. అదే జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గణనీయమైన మార్పును చూపించింది. ఆ తర్వాత ఆర్టికల్ 370 ని రద్దు చేసింది. అది జమ్మూ కాశ్మీర్లో పెను సంచలనానికి కారణమైంది. దీంతో ఈసారి జరిగే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. జమ్ము కాశ్మీర్లో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించామని.. స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే అవకాశం ఇచ్చామని..లాల్ చౌక్ లో జాతీయ జెండాను ఎగరవేశామని బిజెపి నాయకులు చెబుతున్నారు.. మరోవైపు అమర్ నాథ్ యాత్రలో భక్తులకు భద్రత కల్పించాల్సిన దుస్థితి నెలకొందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇలా సవాళ్లు, ప్రతి సవాళ్ల మధ్య తొలి దశలో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి దశలో 24 సెగ్మెంట్లకు ఎలక్షన్స్ నిర్వహిస్తున్నారు.. 24 సెగ్మెంట్లలో 16 కాశ్మీర్ వ్యాలీలో ఉన్నాయి. మిగతా ఎనిమిది జమ్మూ కాశ్మీర్ డివిజన్లో ఉన్నాయి. జమ్ము కాశ్మీర్లో జరిగే ఎన్నికల్లో కమలం పార్టీకి కష్టకాలం ఎదురవుతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కాశ్మీర్ లోయలో 47 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. 19 మంది అభ్యర్థులను మాత్రమే బిజెపి పోటీలోకి దింపింది. అంటే 28 స్థానాలలో బిజెపి పోటీ చేయడం లేదు. వాస్తవానికి ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్లో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని బిజెపి నాయకులు అంటున్నారు. అని వాస్తవ పరిస్థితి అలా లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. శ్రీవల్లి పార్లమెంటు ఎన్నికల్లో జంబుకాశ్మీర్ రాష్ట్రంలో బిజెపి అభ్యర్థులను పోటీలో నిలపలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో సగం కంటే తక్కువ స్థానాలలో అభ్యర్థులను పోటీలో ఉంచడంపై రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి..” ముందుగా మేము ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. టికెట్ ఇచ్చినా మీరు ఎన్నికల్లో నెగ్గే పరిస్థితి లేదు. ఇది మా పార్టీ అధిష్టానం నుంచి మాకు వ్యక్తమైన సందేశం. అందువల్లే మాకు చాలా ఇబ్బందిగా ఉంది. బలహీనంగా ఉన్న స్థానాలలో అభ్యర్థులను నిలిపే అవకాశం లేదని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని” పేరు రాయడానికి ఇష్టపడని బిజెపి నాయకుడు పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాశ్మీర్ లోయలో అభ్యర్థులను పోటీలో ఉంచలేదు. ఇక జంబులోని రెండు పార్లమెంట్ స్థానాలను బిజెపి దక్కించుకుంది. జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019లో రద్దు చేసింది. ఆ సమయంలో కాశ్మీర్ లోయలో చాలా రోజులు నిరసనలు వ్యక్తమయ్యాయి. సమ్మెలు చోటుచేసుకున్నాయి. ఆందోళనలో తగ్గించడానికి భద్రత దళాలు బందోబస్తు పటిష్టం చేశాయి..ఆర్టికల్ 370 ని రద్దు చేసిన తర్వాత కాశ్మీర్ లోయలో శాంతి ఏర్పడిందని.. సాధారణ జీవితం ఏర్పడిందని బిజెపి ప్రకటించింది. లోయ ప్రాంతంలో తీవ్రవాదుల కదలికలు తగ్గిపోయాయని.. ప్రజలు స్వేచ్ఛ జీవితానికి అలవాటు పడుతున్నారని వివరించండి. ఈ ఏడాది మార్చి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీనగర్ ప్రాంతంలో పర్యటించారు. ర్యాలీ నిర్వహించారు.. అయినప్పటికీ ఆ ప్రాంతంలో బిజెపి అభ్యర్థులను నిలబెట్టలేదు. ఏకంగా 28 స్థానాలలో అభ్యర్థులను నిలపకపోవడం సరికొత్త విశ్లేషణలకు కారణమవుతోంది. ఇదే విషయంపై బిజెపి జమ్ము కాశ్మీర్ అధికార ప్రతినిధి అల్తాఫ్ ఠాకూర్ స్పందించారు. “ అసెంబ్లీ ఎన్నికలు మాకు ఒక పరీక్ష లాంటివి. ప్రస్తుత పరిస్థితుల్లో మేము విజయం సాధిస్తే వచ్చే కాలంలో పోటీలో దిగుతాం. కాశ్మీర్ లోయలో కమలం వికసిస్తుందని నమ్మకం మాకుంది. ఏడు స్థానాలను గెలుచుకుంటామని భావిస్తున్నాం. తక్కువమంది అభ్యర్థులను నిలపడం మా వ్యూహాల్లో ఒకభాగమని”ఆయన వివరించారు.

# రోజా రిటర్న్స్...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ తిరుపతి, సెప్టెంబర్ 18:** కోల్పోయిన చోటే వెతుక్కోవాలనే నానుడిని నిజం చేస్తున్నారు మాజీ మంత్రి రోజా. తన సొంత నియోజకవర్గంలో నగరిలో అంతా సెట్ చేసుకోడానికి చకచకా పావులు కదుపుతున్నారు. తన ఓటమి కారణమైన సొంత పార్టీ నేతలపై ప్రతీకారం తీర్చుకుంటున్నారు. తన కంట్లో నలుసులా వ్యవహరిస్తున్న నగరి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కేజే శాంతి దంపతులను పార్టీ నుంచి సస్పెండ్ చేయించిన తన కసిని తీర్చుకున్నారు. నగరిపై మళ్లీ పట్టు పెంచుకునేలా రోజా చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరంగా మారాయి. మూడేళ్లుగా నగరిలో రోజాకు ఎదురైన కష్టాలు అన్నీఇన్నీ కావు. అధికార పార్టీలో మంత్రి పదవిలో ఉన్నప్పటికీ రోజాకు సంతోషం ఉండేది కాదు. మొన్నటి ఎన్నికల వరకు ఆమెకు ఇంటాబయటా సమస్యలే. ముఖ్యంగా సొంత పార్టీ నేతలే రోజాను ఓడించేందుకు కంకణం కట్టుకున్నారు. శపథం చేసి మరీ అన్నంత పని చేశారు. కూటమి సునామీలో తానూ కొట్టుకుపోయానన్న బాధ కన్నా? సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలే వెన్నుపోటు పొడవడం రోజాను ఎక్కువ బాధపెట్టింది. జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్యులు కూడా రోజా ఓటమి వెనక ఉన్నారని అనుమానాలు ఉన్నాయి. ఓటమి తర్వాత మూడు నెలల పాటు సైలెంట్‌గా ఉన్న రోజా.. ఇప్పుడు తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రోజాపై రకరకాల ప్రచారాలు జరిగాయి. ముఖ్యంగా ఆమె వైసీపీని రాష్ట్ర రాజకీయాలను వదిలేసి తమిళ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తారని విస్తృత ప్రచారం జరిగింది. కానీ, ఆ ప్రచారాలను మౌనంగా భరించిన రోజా? వాటి వెనుక సొంత పార్టీ ప్రత్యర్థులే ఉన్నారని గ్రహించి వారికి చెక్ చెప్పేలా అడుగులు వేశారని అంటున్నారు. సమయం చూసి ప్రత్యర్థుల పని పట్టాలని భావించిన రోజా.. పార్టీ అధినేత జగన్‌తో జరిగిన సమావేశంలో మొత్తం తన బాధను వెళ్లగక్కారని చెబుతున్నారు. మూడు రోజుల క్రితం ఉమ్మడి జిల్లా నేతలతో మాజీ సీఎం జగన్ సమావేశమవ్వగా, తన ఓటమికి కారణాలను వివరించిన రోజా? మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి దంపతులపై వేటు వేయాల్సిందిగా కోరినట్లు సమాచారం. రోజా వినతి మేరకు సత్వరమే స్పందించిన జగన్? శాంతి, ఆమె భర్త కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ప్రకటన జారీ చేశారు. వాస్తవానికి రోజాకు? పార్టీలోని మిగిలిన క్యాడర్‌కు చాలా గ్యాప్ ఉండేదని చెబుతున్నారు. నగరిలో రోజాకు వ్యతిరేకంగా మూడు నాలుగు గ్రూపుల పనిచేసేవి. వీరిలో కేజే శాంతి, కుమార్ తప్ప మిగిలిన వారంతా ఎన్నికలకు ముందే టీడీపీలో చేరిపోయారు. ఎన్నికల్లో శాంతి దంపతులు కూడా రోజాకు వ్యతిరేకంగా పనిచేశారనే ప్రచారం ఉంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులైన శాంతి దంపతులు.. రోజా నగరిని వీడితే వైసీపీ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకోవాలని భావించారు. ఎన్నికల అనంతరం రోజాకు నగరికి సంబంధాలు లేవని ఓ వీడియో కూడా విడుదల చేశారు. అయితే ఆ వీడియోపై ఎలాంటి వ్యాఖ్యలు చేయని రోజా సైలెంట్‌గా తన పని పూర్తి చేశారు. అధినేత అండదండలతో పెద్దిరెడ్డి మనషులైనా తన నియోజకవర్గంలో తన మాటే శాసనం అన్న సంకేతాలు పంపగలిగారంటున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా, కేజే శాంతి ఈడిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నామినేటెడ్ పదవిని పొందారు. అంతకు ముందు మునిసిపల్ చైర్‌పర్సన్ గానూ పనిచేశారు. నగరిలో తొలి నుంచి వైసీపీకి వెన్నుదన్నుగా ఉన్నది శాంతి దంపతులే. నగరి వైసీపీ ఇన్ ఛార్జ్ గా రోజా బాధ్యతలు స్వీకరించాక ఆమెకు తొలుత ఆశ్రయం ఇచ్చింది కూడా వారే. 2014, 2019 ఎన్నికల్లో రోజా గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. రెండోసారి రోజా ఎమ్మెల్యే అయ్యాక కేజే దంపతులతో విభేదాలు మొదలయ్యాయి. తెలుగుదేశం పార్టీ నేతలను చేరదీసి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని రోజాపై కేజే దంపతులు వ్యతిరేకత పెంచుకున్నారు. వారి అసంతృప్తిని రోజా కూడా లైట్‌గా తీసుకోవడంతో క్రమంగా గ్యాప్ పెరిగిపోయింది. చివరికి ఒకనాటి మిత్రులు బద్ధశత్రువులుగా మారిపోయారు. వీరి పంచాయతీపై అధినేత వైఎస్ జగన్ ఫోకస్ చేసిన, అసమ్మతి చల్లారలేదు. శాంతి, రోజా చేతులు కలిపేలా బహిరంగ వేదికపై జగన్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. ఇక అప్పటి నుంచి విభేదాలు మరింత ఎక్కువ కావడం.. అవి రోజా ఓటమికి దారితీయడంతో ఇప్పుడు దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు రోజా..మొత్తానికి పార్టీ నుంచి ప్రత్యర్థులను పంపడం ద్వారా నగరిలో రోజా మాటకే వైసీపీ అధిక ప్రాధాన్యమిచ్చినట్లైంది. జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా చెప్పే పెద్దిరెడ్డి సైతం రోజా ఫిర్యాదుపై అభ్యంతరం వ్యక్తం చేయలేదంటున్నారు. దీంతో అధినేత జగన్ వెంటనే చర్యలకు దిగారు. ఇక రోజాకు పార్టీ పరమైన తలనొప్పులు తప్పించడంతోపాటు అదనంగా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించి ప్రోత్సహించారు. ఈ పరిణామాలతో వంద రోజులుగా తనపై వస్తున్న అన్నీ ఊహాగానాలకు చెక్ చెప్పిన రోజా? నగరి వైసీపీలో తనదే హవా అని చాటిచెప్పారు.

# అనంతలో బంజారాలు పండుగ సందడి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ అనంతపురం, సెప్టెంబర్ 18:** సింధు నాగరికత నుంచి సనాతన సంస్కృతి సాంప్రదాయాలను.. సనాతన ధర్మాన్ని పాటిస్తున్నారు బంజారాలు. తెలంగాణలో బతుకమ్మ పండుగ తరహాలో గిరిజన తండాలో పల్లెదనం ఉట్టిపడేలా పూర్వీకుల నుంచి వస్తున్న తమ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. బంజారాలు హర్యాలీ తీజ్ పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. బంజారా కళలను కనుమరుగు కాకుండా వాటికి జీవం పోస్తూ నేటికీ వారి ఆచార సాంప్రదాయాలను అనుసరిస్తూ ఉన్నారు. రాను రానూ మారుతున్న కాలానుగుణంగా బంజారాల తీజ్ పండుగను అక్కడక్కడ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో ఈ ఉత్సవాలను 11 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. విశిష్ట చరిత్ర కలిగిన తీజ్ ఉత్సవాలను కన్యలు పండుగ జరపాలని గ్రామ పెద్ద ఇంటికి వెళతారు. గ్రామపెద్ద కుల గోత్రం వారిని సమావేశపరిచి తీజ్ పండుగ జరపాలని అందరి అభిప్రాయాలు సేకరించి చివరికి నిర్ణయం తీసుకుంటారు. ఈ పండుగ రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క మాసాలలో నిర్వహించుకుంటారు. పూర్వం నుంచి కీర్తనల ఆధారంగా పండుగ శ్రావణ, భాద్రపద మాసాలలో నిర్వహించాలని పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ పండుగ జరపడం వల్ల గోధుమ మొక్కలు గంప (బుట్ట)లో ఏ రకంగా అయితే పచ్చగా మొలకెత్తి పెరుగుతాయో అలా బంజారాల గ్రామలు, సమాజం, పంట పొలాలు, జీవజాతులు అన్ని కూడా సస్యశ్యామలంగా ఉండాలన్న ఆలోచనతో పండుగ నిర్వహిస్తారు. ఈ పండుగ తలపెట్టే బంజారా యువతులు (పెళ్లి కాని యువతులు ) 11 రోజులపాటు వ్రతము అనుసరిస్తూ ఆహార నియమాలను పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరి కుటుంబాలు బాగుండాలని నవతరానికి బీజం లాంటిది తీజ్ పండుగని బంజారా నేతలు పేర్కొన్నారు. గంపలలో మొలకెత్తిన గోధుమ మొక్కలను తుల్జా భవాని సామా సంగ్ మహారాజ్ లను పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి గంపలో పెరిగిన తీజ్ మొక్కలను బంజారా నేతలకు తమ తలపాగలు ఉంచుతారు. ఈ మొక్కలను బంజారా లు భక్తిశ్రద్ధలతో తమ ఇండ్లలో భద్రపరచుకుంటారు. ఆ మొక్కలు ఎవరింట్లో అయితే ఉంటదో వారింట్లో సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతాయని బంజారాల విశ్వాసం. ఉత్సవాల ఆఖరి రోజు గోధుమ మొక్కలు ఉన్న గంపలను శోభాయాత్రగా ప్రదర్శన నిర్వహించి గ్రామ నాయక్ బావిలో నిమజ్జనం చేస్తారు. అనంతరం బంజారా కన్యల సోదరులు తెచ్చిన తిను బండారాలు గుగ్గలను ఒకచోట చేరి ఆరగిస్తారు. ఇంతటితో ఈ పండుగ ముగిస్తుంది. తీజ్ పండుగ తిలకించడానికి రూపా నాయక్ తండాకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి బంజారాలు వచ్చి పండుగలు పాల్గొంటారు. రూపా నాయక్ తండాలోని నాయక్ డావో కార్ భారీ చౌహాన్ రాథోడ్ పమార్ జాదవ్ గోత్రాల వారు సమిష్టిగా పాల్గొని పండుగను జరుపుతారు. రూపా నాయక్ తండాకు అనుబంధంగా ఉన్న కలగల తండా, జేరుట్ల రాంపురం తండా, వెంకటం పల్లి చిన్న తండా, పందికుంట తండా బంజారా లు అధికంగా పాల్గొంటున్నారు.

## విశాఖలో నూనె వ్యాపారుల కృత్రిమ కొరత



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విశాఖపట్టణం, సెప్టెంబర్ 18:** శాఖలో నూనె వ్యాపారులు కృత్రిమ కొరత గేమ్ మొదలెట్టేశారు. నూనెల దిగుమతులపై 20 శాతం సుంకం పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ప్రకటించింది. అది ఇంకా పూర్తిస్థాయిలో అమల్లోకి రాలేదు. కానీ డీలర్లు సిండికేట్‌గా మారిపోయి నూనె అమ్మకాల్ని రెండ్రోజుల పాటు నిలిపేసి కృత్రిమ డిమాండ్ సృష్టించేశారు. శని, ఆదివారాల్లో నూనె అమ్మకాలుండవంటూ చిరు వ్యాపారులకు వర్తమానం పంపించేశారు. అసలే వినాయక చవితి సంబరాల్లో భాగంగా చాలా చోట్ల అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో వినియోగదారులకు జెల్ల కొట్టేలా శనివారం తెల్లవారుజాము నుంచే వ్యాపారులు 30 శాతం ధరలు పెంచేసి విక్రయాలు చేస్తున్నారు. వాస్తవానికి కేంద్రం ప్రకటించింది లూజ్ ఆయిల్‌పై.. అంటే ట్యాంకర్ల ద్వారా గుజరాత్, ముంబయి, కాకినాడ వంటి పోర్టులకు వచ్చే నూనెల్ని బడా వ్యాపారులు ఫిల్టర్ చేసి, ప్యాకెట్లు, డబ్బాల రూపంలో సరఫరా చేస్తుంటారు. ఇదంతా పూర్తవడానికి కనీసం రెండు మూడు రోజులైనా పడుతుంది. కానీ కేంద్రం పేరు చెప్పి వ్యాపారులు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో కోట్లాది రూపాయల నూనె స్టాక్‌ను బ్లాక్ చేసేశారు. ఫలితంగా చిరు వ్యాపారులు కూడా తమ వద్ద ఉన్న స్టాకుకు ధరల రెక్కలు తొడిగేశారు. పదిహేను కిలోల నూనె డబ్బా నిన్నటి వరకు రూ.1600 వరకు పలికేది. ఇప్పుడు ఆ డబ్బాను రూ.1900, రూ.2వేల వరకు అమ్ముకుంటున్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా ఇబ్బందులుంటాయంటూ పెద్ద డీలర్లు, చిన్న డీలర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారు. నూనె ప్యాకెట్ల ధరల్నీ పెంచేస్తున్నారు. కేంద్రం విధించిన 20 శాతం సుంకం పెంపుపై స్థానిక మార్కెట్ మరో 7.5 శాతం ట్యాక్సులు కలపబడతాయి. కానీ అంతకుమరింత అంటూ 30 శాతం అదనంగా ధరలు పెంచేసి విక్రయాలు చేసేస్తున్నారు. నూనె వ్యాపారులు కృత్రిమ మార్కెట్ సృష్టిస్తున్నా విశాఖలో అడిగే నాథుడే లేడు. వినియోగదారులకు ఊరట కలిగించేలా ఏపీ ప్రభుత్వం కనీసం ఒక్క ప్రకటనా ఇవ్వలేదు. పౌర సరఫరాల శాఖ గానీ, మార్కెటింగ్ విభాగం గానీ, జాయింట్ కలెక్టర్ నుంచి గానీ కనీసం సమాచారం లేదు. వరుసగా మూడ్రోజుల పాటు సెలవులు కూడా కలిసి రావడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడిందే పాటగా మల్చుకుంటున్నారు. ఒక్కో బాక్సుపై (16ప్యాకెట్లుండే) కూడా 30శాతం ధరలు అధికంగా పెంచేసి అమ్మేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొవిడ్ విజృంభించిన సమయంలోనూ ఇంతలా ధరలు పెంచలేదని వినియోగదారులు వాపోతున్నారు. పామాయిల్, రిఫైండ్ ఆయిల్ ధరల పెంపుపై అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## టీడీపీ ఆఫీసు దాడిలో 110 మందికి గుర్తింపు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ గుంటూరు, సెప్టెంబర్ 18:** టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో రోజుకో అప్‌డేట్ వస్తోంది. ఇటీవల వైసీపీ కీలక నేతలను విచారణకు పిలిచిన పోలీసులు.. తాజా మరో అప్‌డేట్ ఇచ్చారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో 110 మందిని గుర్తించినట్టు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ వ్యవహారంలో పోలీసులపైనా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారుతెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో 110 మందిని గుర్తించినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు. అరెస్ట్ చేయొద్దంటూ చాలా మంది కోర్టు కెళ్లారని.. మినహాయింపు పొందిన వారిని త్వరలోనే విచారణకు పిలుస్తామని స్పష్టం చేశారు. పోలీస్ విచారణలో నందిగం సురేష్ సహకరించారన్న ఎస్పీ.. సురేష్ చెప్పిన సమాధానాలను క్రాస్ చెక్ చేసుకుంటామని వ్యాఖ్యానించారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు ఊరట లభించింది. టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో దేవినేని అవినాష్, జోగి రమేష్‌కు సుప్రీం కోర్టు ఊరట కల్పించింది. పాస్‌పోర్టులను 48 గంటల్లో అప్పగించాలని ఆదేశించింది. విచారణకు పూర్తిగా సహకరించాలని సూచించింది. మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముందస్తు బెయిల్‌పై విచారణను వాయిదా వేసింది. దీంతో అవినాష్, జోగి రమేష్‌కు తాత్కాలిక ఉపశమనం లభించినట్టు అయ్యింది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇటీవల వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురామ్, లాయర్ గవాస్కర్ పోలీసుల విచారణకు హాజరయ్యారు. అయితే.. వైసీపీ నేతలు విచారణకు సహకరించడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఏ ప్రశ్నలు అడిగినా.. తెలియదు, గుర్తులేదు అంటూ దాటవేత ధోరణి ప్రదర్శి,స్తున్నారని తెలుస్తోంది. దీంతో విచారణ ఆలస్యం అయ్యే అవకాశం ఉందని పోలీస్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని పోలీసులు స్పష్టం చేశారు. అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాస రావు, మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వైసీపీ నేతలను విచారించారు. ఈ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వైసీపీ నేతలు తమ పాస్‌పోర్టును పోలీసులకు అప్పగించారు. దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ పాస్‌పోర్ట్ అప్పగించగా.. లేళ్ల అప్పిరెడ్డికి పాస్‌పోర్ట్ లేదని చెప్పినట్టు తెలిసింది. ఇటు జోగి రమేష్ పాస్‌పోర్ట్ గడువు ముగిసిందని.. చెప్పినట్టు సమాచారం. రెన్యువల్ చేయించాక పోలీసులకు అప్పగిస్తామని జోగి రమేష్ చెప్పినట్టు తెలిసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడితో పాటు టీడీపీ నాయకుడు పట్టాభి ఇంటిపై జరిగి దాడి ఘటనల్లో.. దేవినేని అవినాష్‌పై కేసులు నమోదయ్యాయి. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో అవినాష్ నిందితుడిగా ఉన్నారు. మూడేళ్ల కిందట మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విధ్వంసంలో అవినాష్ నడిపించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ప్రస్తుత ప్రభుత్వం సీరియస్‌గా ఉంది.

## రష్యాలో కొత్త పిలుపు జనాభా కోసం కొత్త ఆఫర్

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ మాస్కో, సెప్టెంబర్ 18:** కొన్నిసార్లు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే పిలుపులు చాలా ఆశ్చర్యకరంగా ఉంటాయి. దేశంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రకరకాల చర్యలు తీసుకుంటూ ఉంటుంది. అయితే జనాభా తగ్గిపోతుండటం అనేది ఏ దేశానికైనా పెద్ద ఎదురుదెబ్బగా మారుతుంది. అందుకే పెళ్లిళు చేసుకోండి, పిల్లల్ని కనండి అంటూ చాలా ప్రభుత్వాలు.. ప్రజలను ప్రోత్సహిస్తూ ఉంటాయి. ఈ క్రమంలోనే తాజాగా రష్యా ప్రజలకు వ్లాదిమిర్ పుతిన్ ప్రభుత్వం ఇచ్చిన సూచన వింటే షాక్ అవుతారు. రష్యాలో జననాల రేటు పడిపోతుండటంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్ సర్కార్.. ప్రజలకు కీలక సూచన ఇచ్చింది. లంచ్, కాఫీ బ్రేక్‌లలో శృంగారంలో పాల్గొనాలని వింత సూచన చేసింది. ఇప్పుడు ఇదే తీవ్ర చర్చకు దారి తీస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు.. ఆ దేశంలో చర్చకు దారితీశాయి. రష్యాలో జననాల రేటు రోజురోజుకూ పడిపోతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్.. సంతానోత్పత్తిని పెంచాలని సూచించారు. ఇందులో భాగంగానే రష్యా ప్రజలు.. పనివేళల్లో భోజన విరామం, కాఫీ విరామాల్లో శృంగారంలో పాల్గొనాలని పేర్కొ?న్నారు. తద్వారా దేశ జనాభా రేటు క్షీణతను తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రష్యాలో స్థిరమైన జనాభా కోసం సంతానోత్పత్తి రేటు ఒక మహిళకు 2.1గా ఉండగా.. ఆ దేశంలో ప్రస్తుతం 1.5గా మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఈ సూచన చేశారు. అయితే రష్యాలో జనాభా పెరుగుదల ఆవశ్యకతను గతంలో పుతిన్ గుర్తు చేశారు. రష్యా ప్రజల సంరక్షణ అనేది తమ దేశ జాతీయ ప్రాధాన్యత అని పుతిన్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా 10 లక్షలకు పైగా యువకులు రష్యాను వీడినట్లు తెలుస్తోంది. ఓవైపు.. సంతానోత్పత్తి రేటు తగ్గడం, మరోవైపు.. యువత దేశాన్ని వీడటంతో పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక రష్యాలో తగ్గుతున్న సంతానోత్పత్తిపై ఆ దేశ ఆరోగ్య మంత్రి డాక్టర్ యెవ్జెనీ షెస్టోపలోవ్ స్పందించారు. చాలా మంది జనం.. పిల్లల్ని కనేందుకు వెనక్కి తగ్గుతున్నారని.. అయితే జీవితం తొందరగా ముగుస్తుందని గుర్తు చేశారు. అందుకే రోజుకు 12 నుంచి 14 గంటలు పని చేసేవారు కూడా తమకు దొరికిన కాస్త బ్రేక్ సమయంలోనైనా సంతానోత్పత్తి పెంచేందుకు సెక్స్‌లో పాల్గొనాలని ప్రజలకు సూచించారు. 1999 జూన్‌లో రష్యాలో లక్ష కంటే తక్కువగా జననాలు నమోదు అయ్యాయి. అయితే అంతకుముందు గణాంకాలతో పోలిస్తే అదే కనిష్టం కావడం గమనార్హం. ఇక యూరో న్యూస్ రష్యా యొక్క అధికారిక గణాంకాల ఏజెన్సీ రోస్‌స్టాట్ ప్రకారం.. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 6నెల్లలో 16వేల కంటే తక్కువ జననాలు నమోదయ్యాయి. మరోవైపు.. జనాభా క్షీణత 18శాతం అదనంగా పెరిగిందని పేర్కొంది. ఈ ఏడాదిలోనే 49వేల మరణాలు సంభవించగా.. అందులో ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగానే అధికంగా మరణాలు సంభవించాయని తెలిపింది

# బంగ్లా కోసం కొత్త ప్లాన్ అవసరం లేదు : టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ



చెన్నై: పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి బంగ్లాదేశ్ జోరుమీద ఉన్నా, ఆ జట్టు పేసర్ నహిద్ రాణా అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ బంగ్లా కోసం పూర్తిగా భిన్నమైన వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం లేదని ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు. ఈ సీజన్‌లో ఇండియా పది టెస్టులు ఆడనున్న నేపథ్యంలో పేసర్లపై ఎక్కువ పనిభారం లేకుండా చూసుకుంటామని చెప్పాడు. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ స్పిన్, పేస్‌ను మెరుగ్గా ఎదుర్కొంటాడన్న హిట్‌మ్యాన్ గురువారం మొదలయ్యే తొలి టెస్టులో అతను తుది జట్టులో ఉంటాడని హింట్ ఇచ్చాడు. 'ప్రతీ జట్టూ ఇండియాను ఓడించాలని ఆశిస్తుంది.

మన జట్టుపై గెలవడాన్ని గౌరవంగా భావిస్తుంది. బంగ్లా కూడా అదే ఆశతో ఉంది. మా ఆలోచన మ్యాచ్‌లు ఎలా నెగ్గాలన్నదానిపైనే ఉంటుంది తప్ప ప్రత్యర్థి జట్టు మా గురించి ఏం ఆలోచిస్తుంది అన్నదానిపై కాదు. ప్రపంచంలోని అత్యుత్తమ జట్లతో ఇండియా క్రికెట్ ఆడింది. కాబట్టి ఇప్పుడు మొత్తం కొత్త ప్రణాళికను ( బంగ్లా కోసం) రచించాల్సిన అవసరం లేదు. బంగ్లా జట్టులో ఒకరిద్దరు కొత్త ప్లేయర్లు వచ్చి బాగా ఆడుతున్నారు. కానీ, మేం ఆ ఆటగాళ్ల గురించి మాత్రమే కాకుండా మొత్తం ప్రత్యర్థి గురించి ఆలోచించి ముందుకెళ్తాం. మా ఆటపై దృష్టి పెడతాం' అని రోహిత్ మంగళవారం మీడియాతో చెప్పుకొచ్చాడు.

**అందరూ అన్నీ ఆడటం సాధ్యం కాదు**

వరుస టెస్టుల నేపథ్యంలో బౌలర్లు ముఖ్యంగా పేసర్ల పని భారాన్ని మేనేజ్ చేయడం అత్యంత ముఖ్యమైన విషయమని రోహిత్ చెప్పాడు. 'మన బెస్ట్ ప్లేయర్లు అన్ని మ్యాచ్‌ల్లో ఆడాలనే ఆశిస్తాం. కానీ, ఎక్కువ మ్యాచ్‌లు ఉన్నప్పుడు అది సాధ్యం కాదు. ఈ సీజన్‌లో టెస్టులు మాత్రమే కాకుండా మధ్యలో టీ20 క్రికెట్ కూడా ఆడాల్సి ఉంది. కాబట్టి బౌలర్లపై అతిగా భారం పడకుండా చూసుకోవాలి. ఇందుకోసం ఓ ప్రణాళికతో ముందుకెళ్తాం' అని రోహిత్ తెలిపాడు.

**కేఎల్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం**

గాయాలు, నిలకడ లేమితో ఇబ్బంది పడుతున్న స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు తమ నుంచి స్పష్టమైన సందేశం ఇచ్చామని తెలిపాడు. 'కేఎల్ ఎంత నాణ్యమైన ఆటగాడో అందరికీ తెలుసు. మా వైపు నుంచి అతనికి ఓ స్పష్టమైన సందేశం ఇచ్చాం. తను అన్ని మ్యాచ్‌ల్లో ఆడాలని, తన అత్యుత్తమ ఆటను చూపెట్టాలని అనుకుంటున్నాం. అతని నుంచి అత్యుత్తమ ఆట రాబట్టడం మా కర్తవ్యం కూడా. కేఎల్ స్పిన్‌తో పాటు సీమర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటాడు. తనకు ఇప్పుడు అవకాశాలు కూడా లభిస్తాయి' అని రోహిత్ అభిప్రాయపడ్డాడు. ఇక, మాజీ చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, అప్పటి సపోర్ట్ స్టాఫ్ పనితీరుతో పోలిస్తే ప్రస్తుతం గంభీర్, ఇతర కోచ్‌ల శైలి పూర్తి భిన్నంగా ఉందని రోహిత్ చెప్పాడు. గంభీర్‌తో మంచి అనుబంధం ఉన్నందున ఈ విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి సమస్య లేదని తెలిపాడు.

# రికీ పాంటింగ్ సర్‌ప్రైజ్... ఐపీఎల్‌లో ఢిల్లీని వీడి మరో జట్టు కోచ్‌గా ఒప్పందం



వచ్చే ఏడాది జరగనున్న ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుని వీడి పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్‌గా అతడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. తన దేశానికే చెందిన ట్రెవర్ బేలిస్ స్థానంలో ఈ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ మేరకు పంజాబ్ కింగ్స్ నేడు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. 'పంటర్ ఈజ్ పంజాబ్. పంజాబ్ జట్టు కొత్త కోచ్‌గా నియమితుడయ్యాడు" అని ప్రకటనలో పేర్కొంది. తనకు హెడ్ కోచ్‌గా అవకాశం కల్పించిన పంజాబ్ కింగ్స్ జట్టుకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని పాంటింగ్ ప్రకటించాడు. కొత్త సవాలును స్వీకరించడానికి ఆనందిస్తున్నానని పేర్కొన్నాడు. యజమానులు, మేనేజ్‌మెంట్‌లతో సంప్రదింపులు చేశానని, జట్టు విషయంలో వారి విజన్ చూసి ఉప్పొంగిపోయానని అన్నాడు. పంజాబ్ కింగ్స్‌ను సరికొత్తగా ముందుకు తీసుకెళతానని, అది అందరూ చూస్తారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. పాంటింగ్ మంగళవారమే ఒప్పందంపై సంతకం చేశాడని, నాలుగు సంవత్సరాలపాటు కోచ్‌గా కొనసాగనున్నాడని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. పటిష్ఠమైన జట్టును రూపొందించేందుకు పాంటింగ్‌కు తగిన సమయం ఉందని, మిగతా సహాయక సిబ్బందిపై పాంటింగ్ నిర్ణయం తీసుకుంటాడని వివరించాయి. కాగా రికీ పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు దాదాపు ఏడేళ్ల పాటు పని చేశాడు. అతడి ఆధ్వర్యంలో 2020లో ఫైనల్‌కు చేరినప్పటికీ టైటిల్ దక్కలేదు. ఇక ముంబయి ఇండియన్స్ జట్టుకు కూడా కోచ్‌గా పాంటింగ్ పనిచేశాడు.

ఇదిలావుంచితే 2008లో ఐపీఎల్ ప్రారంభమవగా... పంజాబ్ కింగ్స్ జట్టు ఒక్కసారి కూడా ఐపీఎల్‌ని గెలవలేదు. ఆస్ట్రేలియాకు ప్రపంచ కప్‌లు అందించిన కెప్టెన్‌గా పాంటింగ్ కు విశేష అనుభవం ఉండడంతో పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ సహ యజమానులు అతడి వైపు మొగ్గుచూపినట్టు తెలుస్తోంది.

# పంత్ ఓకే.. బ్యాకప్ వికెట్ కీపర్ ఎవరు?ఇద్దరిలో ఎవరికి ఛాన్స్?

ఇంటర్నెట్ డెస్క్: భారత జట్టులో సీనియర్ల యుగం ముగింపు దశలో ఉంది. టాప్ ప్లేయర్లు ఆటకి వీడ్కోలు పలుకుతున్నారు. ఈనేపథ్యంలో జట్టులో యువ ఆటగాళ్లను బీసీసీఐ నిశితంగా పరిశీలిస్తోంది. అవకాశాలు ఇస్తూ.. వాళ్లు ఎంతవరకు సీనియర్లకు ప్రత్యామ్నాయం అవుతారు అనేది గమనిస్తోంది. ఈ క్రమంలో టీమ్ ఇండియాలో బ్యాకప్ వికెట్ కీపర్ ఎవరు అనే చర్చ కూడా మొదలైంది. దానికి ఆసక్తికర సమాధానం వస్తోంది. 2022లో కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. ఐపీఎల్‌లో సెట్‌బ్యాక్ ఇచ్చిన రిషభ్ పంత్ ప్రస్తుతానికి మూడు ఫార్మాట్లలోనూ వికెట్ కీపర్. అయితే అతడికి బ్యాకప్ ఎవరు అనేదే ప్రశ్న. వరుసగా విదేశీ టూర్లు, స్వదేశీ టోర్నీలు ఉండటంతో పంత్‌కు రెస్ట్ అవసరమైనా, లేదా ఏమైనా గ్యాప్ తీసుకోవాలని ఆయన అనుకున్నా.. ప్రత్యామ్నాయం ఎవరు అనేది కీలకంగా మారింది. ప్రస్తుతానికి అయితే ఈ రేసులో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ ఉన్నారు. దేశవాళీ ప్రతిభను కొలమానంగా తీసుకొనే జట్టులోకి తీసుకుంటారు అనేది తెలిసిన విషయమే.



**శాంసన్ ఎందుకు ఇలా..**

అపార ప్రతిభ ఉన్నప్పటికీ దానిని మోస్తారుగా ప్రదర్శిస్తూ నెట్టుకొస్తున్నాడు వికెట్ కీపర్ సంజూ శాంసన్. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కి కెప్టెన్‌గా ఉంటూ అద్భుత ప్రదర్శన ఇస్తున్నా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అడపాదడపా జాతీయ జట్టులోకి వచ్చినప్పుడు నిరాశపరిచాడు. జులైలో జరిగిన శ్రీలంక పర్యటనలో రెండు మ్యాచ్‌ల్లో ఫైనల్ 11కి ఎంపికయ్యాడు. అయితే ఆ రెండుసార్లూ డకౌట్‌గానే వెనుదిరిగాడు. పోనీ దులీప్ ట్రోఫీలో రాణించి సుదీర్ఘఫార్మాట్‌లో జాతీయ జట్టు తలుపు తడతాడేమో అనుకుంటే ఇండియా %జ%తో జరిగిన మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పట్టుమని పది పరుగులు కూడా చేయలేదు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 45 బంతుల్లోనే 40 పరుగులు చేసినా.. జట్టుకు అవసరమైన సమయంలో వెనుదిరిగాడు. క్రీజులో ఉన్నంతసేపు ఏదో వన్డే మ్యాచ్ ఆడుతున్నట్లు కనిపించాడు తప్ప.. సుదీర్ఘ ఫార్మాట్‌కు కావాల్సిన ఓపిక కనిపించలేదు.

# పర్ఫెక్ట్ లిప్ లాక్.. పర్ఫెక్ట్ కపుల్.. మాల్తీ ఏంటి ఆ రియాక్షన్?

ఆషికా రంగనాథ్ చీరలో చాలా అందంగా ఉంది





ఈ అందమైన జంట ఒకరికోసం ఒకరు.. ఒకరు లేని లోకంలో మరొకరు లేరు! అంతగా అన్యోన్య దాంపత్యంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇంతకీ ఈ జంట ఎవరో చెప్పాల్సిన పని లేదు. ది గ్రేట్ ప్రియాంక చోప్రా- నిక్ జోనాస్ గురించే ఇదంతా. నిక్ ని భారతీయ వనిత పీసీ పెళ్లాడిన కొద్ది రోజులకే పాపులర్ అమెరికన్ పత్రిక ఈ జంటపై విషం కక్కింది. వీళ్ల మధ్య అన్యోన్యత లేదని, త్వరలోనే విడిపోతున్నారని కూడా రాసేసింది. అయితే ఈ కక్ష పూరిత కథనం ఎప్పటికీ నిజం కాదని నిరూపించింది ప్రియానిక్ జంట. ఆరేళ్లుగా వారి అన్యోన్యత, స్నేహం, అంతులేని ప్రేమ అభిమానులకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. పీసీ ఎంతో స్వేచ్ఛగా జాయ్ ఫుల్ గా విదేశీ భర్తతో ముందుకు సాగుతోంది. %ూశ్రీంశీ =ఝబ% - సౌత్ సినీ పరిశ్రమ మొత్తం ఇప్పుడు ఇవే ప్రకంపనలా? ఇక మాల్తీ మేరీ రాకతో పీసీ-నిక్ జంట మరింత ఆనందంగా ఉన్నారు. మాల్తీని వదిలి క్షణమైనా ఉండదు ఈ జోడీ. కపుల్ గోల్స్ అన్న పదానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. తాజాగా జోనాస్ బ్రదర్స్ ఈవెంట్లో మాల్తీ మేరీ సందడి చేసిన తీరు చూసాక ఈ విషయాన్ని మీరే చెబుతారు. మరోవైపు ఇదే వేదికపై ప్రియాంక చోప్రా- నిక్ జోనాస్ డీప్ లిప్ లాక్ అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షించింది. మమ్మీ డాడీ అలా లిప్ లాక్ వేస్తుంటే కుమార్తె మాల్తీ మేరీ ఏం చేసిందో చూస్తున్నారు కదా! అలా తన కళ్లకు చేతులు అడ్డు పెట్టుకుని నా కళ్లతో నేను చూడలేను ఈ రచ్చ అన్నట్టుగానే కనిపిస్తోంది. ఈ ఫన్నీ ఇన్సిడెంట్ ని కెమెరా క్యాప్చర్ చేసిన తీరుకు హ్యాట్సాఫ్ చెప్పాలి. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. పీసీ ఇన్ స్టాలో ఈవెంట్ నుంచి కొన్ని వీడియోలను కూడా షేర్ చేసింది. వాటికి ఒక అందమైన క్యాప్షన్ ఇచ్చింది. - సోమవారం రాత్రులు చాలా సరదాగా ఉండకూడదు%--% అంటూ కొంటెగా క్యాప్షన్ ఇచ్చింది. అంతేకాదు పీసీ తన గతంలోకి వెళ్లి సుదీర్ఘమైన నోట్ రాసింది. 24 ఏళ్ల క్రితం ఈ ఎరీనాలో మిస్ వరల్డ్ కిరీటాన్ని పొందాను. అప్పట్లో దీనిని మిలీనియం డోమ్ అని పిలిచేవారు. నేను నా చిన్నప్పటి 18 ఏళ్లను ఎప్పటికీ మరచిపోలేను. ఉత్సాహంగా, నాడీగా .. పోటీతత్వంతో నేను ఉత్తమంగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నాను. 30 నవంబర్ 2000 నుండి నేను ఎప్పటికీ మరచిపోలేని జ్ఞాపకం.. అందమైన హేమంత్ త్రివేది డ్రెస్‌తో పెన్సిల్ హీల్స్‌పై బ్యాలెన్స్ చేస్తున్న అనుభూతి.. అది నా బాడీ టేప్ ఆన్‌లో ఉండదు. ఎందుకంటే నాకు చాలా చెమటలు పట్టాయి. అందుకే మీరు గూగుల్ లో ఫోటోలు వెతికితే నేను గెలిచిన తర్వాత, నేను కృతజ్ఞతతో నమస్తే చెబుతూ కనిపిస్తాను. కానీ నేను నిజంగా నా దుస్తులను జారకుండా ఆపడానికి తీవ్రంగా ప్రయత్నించాను. అప్పటికి నేను బ్రతికిపోయాను.. చివరికి అంతా బాగానే ముగిసింది.. అని తెలిపింది. %ూశ్రీంశీ =ఝబ% - వాళ్ళలా ఎదిగేదెలా? %ొ% నా భర్త , అతని సోదరులు, నా కుమార్తె, కుటుంబం, స్నేహితులతో కలిసి ఇక్కడకు తిరిగి రావడం చాలా పూర్తి వృత్తం.. జీవితం బాగుంది.. కృతజ్ఞత... అని కూడా పీసీ ఆనందం వ్యక్తం చేసింది. ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ పై ఇన్ స్టాలో అభిమానులు రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారు. %--%బేబీ మాల్టీని చూడు ఆమె సిగ్గుపడుతూ ఉంది .. అందంగా ఉంది ..%--% అంటూ పై ఫోటోని చూసిన అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.



స్రవంతి చొక్కరపు సొగసైన నీలం మరియు పసుపు గౌను

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com